


'బెల్టు' జోరు

- పల్లెల్లో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు
- తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకు విక్రయాలు
- ఆదాయంపైనే దృష్టి సారిస్తున్న సంబంధిత అధికారులు
- పెడదారి పడుతున్న యువత

పల్లెల్లో బెల్ట్‌షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మారుమూల గ్రామాల్లోనూ మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్ షాపుల దం దాపై ఉక్కుపాదం మోపుతామని చెబుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని చెబుతున్నారు.

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 8: జిల్లాలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నా అధికారులు అరికట్టడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో బెల్టుషాపుల జోరుతో గ్రామాల్లో జనం బేజారవుతున్నారు. విచ్చలవిడిగా సాగుతున్న మద్యం విక్రయాలతో పల్లెల్లో చిచ్చు రేపుతుంది. సాయంత్రం వేళల్లో తరచూ వివాదాలు, గొడవలు, ఇలా ప్రశాంతంగా ఉండాల్సిన పల్లెలు పట్టు తప్పుతున్నాయి. గతంలో ప్రభుత్వం బెల్టు షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలున్నాయి. సంబంధిత అధికారులు సైతం చూసీచూడనట్టు వ్యవహరించడంతో యథేచ్ఛగా బెల్టు దందా కొనసాగుతోంది. ప్రస్తుతం కొందరు అదే వృత్తిగా భావించి బెల్టు దందాపైనే ఆధారపడి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే బెల్టు షాపులను తొలగిస్తామని చెప్పింది. దీంతో ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా లోని 15 మండలాల పరిధిలో 335 గ్రామ పంచాయతీలున్నాయి. గ్రామానికి 3నుంచి 5 బెల్టు షాపులు ఉన్నట్లు అంచనా. మొత్తంగా 1000-1200 వరకు బెల్టు షాపులు ఉన్నట్టు తెలుస్తోంది. బెల్టు షాపులను కిరాణ, కూల్‌డ్రింక్స్ దుకాణాల పేరిట బెల్టు కొనసాగిస్తూ సొమ్ముచేసు కుంటున్నారు.

వైన్స్ షాపుల నుంచి సరఫరా..

ఆయా గ్రామాల సమీపంలో గల వైన్స్ షాపుల నుంచి యథేచ్ఛగా సరఫరా చేసి దుకాణం మాటున అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా రు. గ్రామాల్లో ఏ సమయంలోనైనా మద్యం లభించడం తో పాటు మందు బాబులకు సకల సౌకర్యాలు కల్పించడంతో అధిక ధరను కూడా లెక్క చేయకుండా మద్యం కొనుగోలు చేస్తూ సేవిస్తున్నారు. నిత్యం తెల్లవారుజామునుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొన సాగిస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదు. కాగా జిల్లా సరిహద్దు మండలాలైన సిర్పూర్(టీ), పెంచికల పేట, దహెగాం, చింతల మానేపల్లి, వాంకిడి, కౌటాల వంటి మండలాలు మహారాష్ట్రకు ఆనుకొని ఉన్నాయి. దీంతో మహారాష్ట్ర దగ్గరగానే ఉండడంతో అక్కడి నుంచి సైతం మద్యం దిగుమతులు జరుగుతున్నాయి. అక్కడ కొన్ని రకాల మద్యం తక్కువ ధరకు దొరుకతుం డంతో పలువురు ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

ఎనీ టైం మందు..

బెల్ట్ షాపులన్నీ ఎనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. మద్యం దుకాణాలు మూసిన తరువాత తెల్లవారు జామున 4 గంటల నుంచి అర్ధ రాత్రి 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగు తున్నాయి. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా మద్యం దొరుకుతోంది. మండల కేంద్రాలు, గ్రామాల్లో తలుపుతట్టి పలానా వాడిని వచ్చాను అంటే ఏ సమయంలోనైనా మద్యం ఇస్తున్నారు. ఇలా వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నా అధికారులు అడపాదడపా దాడులు చేసి కేసులు నమోదు చేసి చేతులుదులుపుకోవడం మామూలైందని విమర్శలు ఉన్నాయి. కాగా కొన్ని మండలాల్లో జనావాసాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో రచ్చే సాగుతుంది. ఆటుగా వెళ్తున్న మహిళలు, ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడతున్నారు. రాత్రి వేళల్లో మందు బాబుల ఆగడాలను భరించలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందు బాబులు బహిరంగానే మూత్ర విసర్జన చేయడం వంటివి చేయడంతో అటుగా వెళ్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవతున్నారు. బెల్టు షాపులు గ్రామాల్లో తొలగించేలా అధికారులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం సైతం ఈ దిశగా ఆలోచన చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

కేంద్ర పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి



మాట్లాడుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 8: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. స్థానిక కిమ్స్ మల్టీస్పెషాల్టీ ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు సమావేశంలో ఆమె మాట్లాడారు. నారీ శక్తి వంతం అభియాన్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని చెప్పారు. మహిళా విభాగం పటిష్ఠతకు పాటుపడాలని పిలుపునిచ్చారు. బీజేపీ చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో నిర్వహించే పార్లమెం టు ఎన్నికల కోసం కార్యక ర్తలు బూత్ లెవల్ నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు వెళ్లి వివరించాలని కోరారు.

13న జిల్లా విద్యా సదస్సు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 8: టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విద్యా సదస్సును ఈ నెల 13న ఆసిఫాబాద్‌లోని ఎస్‌ఎం గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యారంగం సవాళ్లు, పరిష్కారం దిశగా చర్యలు, భవిష్యత్తు కార్యచరణ, తదితర అంశాలపై సదస్సులో చర్చ ఉంటుందన్నారు. ఈ సదస్సుకు ప్రభుత్వ అన్నీ యాజమాన్యాల గురుకుల, కేజీబీవీ, యూఆర్ఎస్, ఆశ్రమ, ఆదర్శ నాయకులు హాజరు కావాలని ఆమె కోరారు. సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్టు తెలిపారు. సమావేశంలో మహిపాల్, బాలకృష్ణ, స్వాతి, స్నేహిత, అనుష, శిరీష పాల్గొన్నారు.

ఆస్తి పన్ను సకాలంలో వసూలు చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 8: పట్టణంలోని 30 వార్డుల్లోని ఆస్తి పన్నును సకాలంలో సిబ్బంది, అధికారుల వసూలు చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం స్థానిక మున్సిపాల్టీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తి పన్నుతో పాట పెండింగ్‌బకాయిలు కూడా చేయాలన్నారు. వసూళ్ల చేసిన మొత్తం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఇందుకు వార్డుల వారిగా స్పెషల్‌డ్రైవ్ చేపట్టాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8: మండలంలోని నజ్రూల్ నగర్ మార్కెట్‌లో రెండు షాపుల్లో నిల్వ ఉంచిన 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురవారం పట్టుకున్నారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు దాడులు చేయగా అక్రమంగా పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు డీటీ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు శ్యాంలాల్, రాజ్‌కుమార్ తెలిపారు. కొనుగోలు చేసిన రేషన్ బియ్యం స్థానికంగా ఇటుక బట్టీల్లో పని చేసే కార్మికులు, తదితరులకు ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని అధికారులు తెలిపారు. ఎక్కువ మొత్తంలో నిల్వ అయితే మహారాష్ట్రకు పంపిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు కేసు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు.

కుష్టు వ్యాధిని నిర్మూలించాలి

వాంకిడి, ఫిబ్రవరి 8: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెచ్ఈవో రవిదాస్ అన్నారు. గురువారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, సాయిగోపాల్ పాఠశాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే తక్షణమే సమీప ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంతోష్, క్రిసియానా, రుక్మిణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 8: జిల్లా కేంద్రంలోని ఎస్టీ మేరీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న బొమ్మెన సైవర్ధన్ ఈ నెల 9 నుంచి 1 వరకు మహారాష్ట్రలోని సేవాగ్రంలో జరిగే జాతీయ స్థాయి అత్యపత్య పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మేరీ కేవీ, కరస్పాండెంట్ జాన్సీలు తెలిపారు. జిల్లా తరపున మందమర్రిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అత్యపత్య ఎంపిక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, కరస్పాండెంట్, పీఈటీ రాకేష్, కిరణ్, అర్చన, క్లాస్ టీచర్ శైలజతో పాటు పాఠశాల బృందం సభ్యులు అభినందించారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

సిర్పూర్(యు), ఫిబ్రవరి 8: ఆధ్యాత్మికతతో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత లభిస్తుందని వినాయక్ మహారాజ్ అన్నారు. మండలంలోని మహాగాంలో ఏడు రోజులుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం గురువారం ముగిసింది. శ్రీ సంత్ సురోజీ బాబా 39వ పుణ్యతిథిని పురష్కరించుకొని కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయక్ మహారాజ్, లింగోజీ మహారాజ్, వాసుదేవ్ మహారాజ్, రాంషా మహారాజ్, కిషన్ మహారాజ్, పంద్ర జాలింషా మహారాజ్, మూరులి మహారాజ్, దేవ్‌రావు మహారాజ్, గంగారాం మహారాజ్ ప్రవచించారు. కార్యక్రమంలో గురుదేవ్ సేవ ఆశ్రమం పీఠాధిపతి మెస్రం కైలాస్ మహారాజ్, గ్రామ పటేల్ మెస్రం తాను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవం త్‌రావు, మాజీ సర్పంచులు ఆత్రం పద్మబాయి, ఆత్రం రాజేశ్వర్, మెస్రం భూపతి, ఆర్క నాగోరావు, పెందోర్ నాగోరావు, మడావియాదవ్‌రావు, శివాజీ, గౌతం పాల్గొన్నారు.

ఐదో తరగతి ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8: చీఫ్ సూపరింటెండెంట్‌లు, శాఖ అధికారులు ఐదో తరగతి గురుకులాల ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే అ న్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేవ మందిరంలో గురువారం వీటీజీసెట్-24 5వ తరగతి గురుకులాలలో ప్రవేశ కోసం ఈ నెల 11న ఆదివారం జిల్లాలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన, వెనుకబడిన తరగతుల, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశం కోసం నిర్వహించే పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 9పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో ఆసిఫాబాద్‌లో 5, రెబ్బెనలో 1, సిర్పూర్(టి)లో 3 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నెల 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష ఉంటుందని అందుకు అనుగుణంగా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సాంఘీక సంక్షేమ గురుకులాల ఆర్‌సీవో స్వరూపారాణి, గిరిజన గురుకులాల ఆర్సీవో గంగాధర్, జిల్లా సమన్వయకర్త బాలరాజు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

జిల్లాలో పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో చేపట్టిన పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో పరిశుభ్రమైన గ్రామ పంచాయతీల ఏర్పాటులో భాగంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ వరకు నిర్వహించనున్నామని తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని చెప్పారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు క్లోరినేషన్ చేయాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతోనే స్థానికులకు ఉద్యోగాలు

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతోనే స్థానికులకు 80 శాతం కాంట్రాక్టు ఉద్యోగాలు అమలయ్యాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్‌గౌడ్ అన్నారు. ఐఎన్టీయూసీ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, యువ నాయకుడు గడ్డం వంశీవివేక్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు సొత్కు సుదర్శన్, నెర్వట్ల శ్రీనివాస్, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల శ్రీనివాస్, గడ్డం రజిని, రాయబారపు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: తమ సమస్యలు పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం సంఘం అధ్యక్షుడు దండంరాజు రాంచందర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ కోరారు. ఈ మేరకు వారు సింగరేణి ఉద్యోగుల మేళాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు. పలువురు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించాలని, ప్రధాన నగరాల్లో మందులు అందించేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. పింఛన్‌ను కనీసం రూ1000గా నిర్ణయించాలని కోరారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, సింగ రేణి డైరెక్టర్(పా) శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్‌లకు వినతిపత్రాలు అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం(330/2021) క్యాలెండర్‌ను జీఎం బి సంజీవరెడ్డి, గోపాల్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు చేస్తామని, బ్యాక్‌లాగ్ పోస్టులలో అర్హత ఉన్న వారికి యాక్టింగ్ కల్పించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ కర్ణ నాయక్, శ్రీరాంపూర్ ఏరియా నాయకులు చందర్, నవీన్ కుమార్, శశిధర్, దిలీప్ కుమార్, భరత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను చేరుకోవాలి

- డైరెక్టర్(కోల్ మూమెంట్) అల్విన్

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8 : ఈ ఆర్థిక వార్షికానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని డైరెక్టర్(కోల్ మూమెంట్) అల్విన్ అన్నారు. గురువారం ఆయన సీసీసీలోని సింగరేణి విశ్రాంతిగృహంలో అధికారులతో సమీకా సమావేశం నిర్వహించారు. శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలు రోజువారీ ఉత్పత్తికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఉత్పత్తితో పాటు రక్షణను తప్పనిసరిగా పాటించాలన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, రవా ణాను ఏరియా జీఎంలు నిత్యం పర్యవేక్షించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అవసరమైన బొగ్గును నిల్వ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల జీఎంలు సంజీవరెడ్డి, మనోహర్, రవి ప్రసాద్, మార్కెటింగ్ అండ్ మూమెంట్ డీజీఎం సురేందర్ రాజు, శ్రీరాంపూర్, ఇందారం ఓసీపీల పీఓలు పురుషోత్తమ రెడ్డి, శ్రీనివాస్, ఏజెంట్లు ఏవీరెడ్డి, గోపాల్‌సింగ్, రాముడు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ అల్విన్

శ్రీరాంపూర్: తమ సమస్యలు పరిష్కరించాలని శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం నాయకులు సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) అల్విన్‌ను కోరారు. గురువారం ఆయన సీసీసీలోని సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఆయనను సన్మానించారు. తమ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల జీఎంలు జీఎం బి సంజీవరెడ్డి, ఎ. మనోహర్, రవి ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బబాజీసైదా

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: కార్మికుల డిమాండ్ల సాధనకు ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బబాజీసైదా అన్నారు. గురువారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు భారీ సంఖ్యలో ఉన్నారని, వారికి హక్కులు కల్పిస్తూ, సమస్యలు పరిష్కరించాలన్నారు. సీఎంపీఎఫ్ అమలు చేయాలని, వైద్య సౌకర్యం కల్పించాలని, హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు పెర్క్స్‌పై వచ్చే పన్నును యాజమాన్యమే చెల్లించాలని, సొంతింటి పథకం అమలు చేయాలని, మారు పేర్లు సరి చేయాలని, డిపెండెంట్ల వయస్సును 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచాలని కోరారు. ఇటీవల హైదరాబాద్‌లో నియామకపత్రాలు ఇచ్చారని, కానీ ఆ విధానం సరికాదన్నారు. దీనివల్ల ఉద్యోగార్థులు ఇబ్బందులకు గురవుతారని, సంస్థకు ఆర్థిక భారం పడుతుందన్నారు. గతంలో మాదిరిగా గనులపై క్లర్లుల చేతులమీదుగా నియామకపత్రాలు అందించాలని సూచించారు. సమ్మెకు కార్మిక, కర్షక వర్గాలు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో కొమురయ్య, నర్సింగరావు, నవీన్ రెడ్డి, రాజయ్య, సదానందం, రాజేంద్రప్రసాద్, మహేశ్, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: రైతు, కర్షక, కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధన కోసం 16వ తేదీన చేపడు తున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు గాండ్ల సంపత్, కంది శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్‌కే 5 గనిపై సమావేశం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: ఆర్‌కే 5 గనిపై గురువారం మల్టిడిపార్ట్‌మెంటల్ సమావే శం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం బి. సంజీవరెడ్డి హాజరయ్యారు. లక్ష్యాలను అధిగమించేందుకు ఉద్యోగులు ప్రయత్నించాలని సూచించారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, యాక్టింగ్ మేనేజర్ ఈ. శివయ్య, సంక్షేమాధికారి రణదీప్, పిట్ కార్యదర్శి నర్సింగరావు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ ఇచ్చేందుకు హామీ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ. 1000లు ఇచ్చేందుకు కృషి చేయాలని బీఎంఎస్ బొగ్గు గనుల ఇన్‌చార్జి, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పింఛన్ పెంపుదలపై వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని బొగ్గు శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనాను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, హామీ ఇచ్చారు. త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తానని తెలిపారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటూన్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు ప్రతిక అందే ఏర్పాటు చేస్తారు

పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674

C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

కారుణ్య నియామక పత్రాలు హైదరాబాద్‌లో ఇవ్వడం సరికాదు

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8: సింగరేణిలో మెడికల్ ఇన్వాలిడేషన్ పేరిట అన్‌ఫి ట్ అయిన కార్మికుల పిల్లలకు సింగరేణి యాజమాన్యం కారుణ్య నియామక పత్రాల ను హైదరాబాద్‌లో ఇవ్వడం సరికాదని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు. గురువారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 11 ఏరియాల్లో ఎక్కడి ఏరియాలకు అక్కడనే కారుణ్య నియామక పత్రాలను ఇచ్చేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పద్ధతిని ప్రవేశపెట్టడం మంచిది కాదన్నారు. సమావేశంలో ఎండి అక్బర్ అలీ, దాగం మల్లేష్, ఇప్పకాయల లింగయ్య, సత్యనారాయణ, పెద్దపల్లి బానయ్య, గాండ్ల సంపత్, కుమారస్వామి, ఓదెలు, కొమురయ్య పాల్గొన్నారు.

- **కార్మికులు జవాబుదారీగా పనిచేయాలి**

కార్మికులు జవాబుదారీగా పనిచేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శిగుర్తింపు సంఘం నాయకుడు సలేంద్ర సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి బీమనాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం ఏరియాలోని వర్క్‌షాప్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు గుర్తింపు సంఘంగా ఎన్నుకున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా పనిచేయాలన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో సమ్మె విజయవంతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు



కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ కృషి

- బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి

రెబ్బెన, ఫిబ్రవరి 8: సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని గోలేటీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి అన్నారు. గురువారం ఖేల్ మహేంద్రభవన్‌లో ఏర్పాటు చేసిన గోలేటీ సీహెచ్‌పీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు ఏఐటీయూసీకి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు బయ్య మొగిలి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన 49 అంశాలను అమలు చేసేందుకు దశలవారీగా పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ కార్యదర్శులు జగ్గయ్య, శేషు, జి.శివరావు, కిరణ్‌బాబు, జూపాక రాజేష్, మీస చంద్రశేఖర్, సముద్రాల ఆనంద్, డి.దివాకర్, పిట్ కార్యదర్శిలుఅశోక్, రామయ్య, నాయకులు శ్రీనివాస్, గజ్జల రాజయ్య, సురేష్, వేణుగోపాల్, అమర్ సింగ్, పాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోలేటి సీహెచ్‌పీ నూతన కమిటీ

గోలేటి సీహెచ్‌పీ నూతన కమిటీ గురువారం ఏర్పాటైంది. పిట్ కార్యదర్శిగా ఎంబడి రామయ్య, సహాయ కార్యదర్శిగా ఎల్తూరు శ్రీనివాస్, ఏ రిలే షిఫ్ట్ ఇన్‌చార్జీగా అమర్ ఎంగ్, బి రిలే షిఫ్ట్ ఇన్‌చార్జీగా చంద్రయ్య, సీ షిఫ్ట్ ఇన్‌చార్జీగా శ్రీనివాస్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జీగా ఎండి ఆదం సమీ, మైన్స్ కమిటీ సెఫ్టీ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

నూతన యంత్రాలు ప్రారంభించిన జీఎం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: శ్రీరాంపూర్ ఓసీపీ కోసం కొనుగోలు చేసిన షావెల్, మూడు డంపర్ యంత్రాలను ఏరియా జీఎం బి సంజీవరెడ్డి గురువారం ప్రారంభించారు. ఓసీపీకి అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచుతామని, ఉద్యోగులు వాటిని వినియోగించుకొని నాణ్యమైన బొగ్గును వెలికి తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీవో పురుషోత్తమ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ సుధీర్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నల్లపు సత్తయ్య, సంక్షేమాధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

జైపూర్, ఫిబ్రవరి 8 : కార్మికులు, అధికారులు సమన్వయంతో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఐకేపీ1 ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం ఐకే1ఏ, ఓసీపీలో మల్టీ డిపార్టుమెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడం కోసం, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడం కోసం శ్రమించాలన్నారు. అనంతరం ఎంత బొగ్గు ఉత్పత్తి చేయాలి, యంత్రాల వినియోగం, లక్ష్యం సాధన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా అసిస్టెంట్ బ్రాం చ్ కార్యదర్శి కొమురయ్య మాట్లాడుతూ మల్టీ డిపార్టుమెంటల్ సమావేశాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మల్టీ డిపార్టుమెంటల్ టీం కన్వీనర్ రఘుకుమార్, అధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, చిరంజీవులు, శ్రీధర్‌రావు, అరవింద్,నరేష్, శ్రీనివాస్, రమేష్, రవికుమార్, బ్రహ్మాజీరావు, నాగన్న, ఆత్మరాం సహానీ, రమేశ్, నవీన్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

11న వార్షిక క్రీడా వేడుకలు

రెబ్బెన, ఫిబ్రవరి 8: బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి స్కూల్ మైదానంలో ఈ నెల 11న సాయంత్రం 5.30 గంటల నుంచి సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 90వ వార్షిక క్రీడా వేడుకలు నిర్వహించనున్నట్లు జీఎం రవిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఇందుకు అధికారులు, వారి సతీమణులు, కార్మికులు, కుటుంబ సభ్యులకు ఈ నెల 11న సాయంత్రం 4.00 గంటల నుంచి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

GLOBAL CINEMAS LLP

VALENTINE TEDDY DAY
రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 110/- 80/- 50/-
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
(టికెట్ ధర : 110/- 80/- 50/-
మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

GEETHA FILM DISTRIBUTERS

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

కోటపల్లి, ఫిబ్రవరి 8: మండల కేంద్రం లోని మోడల్ స్కూల్, కళాశాలలో గురువారం అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పర్సంటేజీ పరీక్షలు నిర్వహించారు. 9 నుంచి ఇంటర్ వరకు 182 మంది విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే వైద్యులు వెంకటేశ్వర్లు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న వారికి ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేందర్, ఉపాధ్యాయులు వీరస్వామి, మహేష్, సలీం, రాజశేఖర్, అనూష, శైలజ, హేమలత పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

సిర్పూర్(టి), ఫిబ్రవరి 8: పారిశుధ్యంపై గ్రామస్థులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేకాధికారి సురేష్‌బాబు అన్నారు. గురువారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సిర్పూర్ (టి) పంచాయతీలోని రైల్వేస్టేషన్, జ్యోతినగర్, డౌనల్‌ఏరియా, భీంకాలనీ, దుబ్బగూడ కాలనీల్లో స్పెషల్ డ్రైవ్ కింద మురికి కాలు వలను శుభ్ర పరిచారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు ఇంటి ముందు తడి, పొడిచెత్త పడేయకుండా గ్రామ పంచాయతీ నుంచి వచ్చే వాహనంలో వేయాలని చెప్పారు. ఇంటి పరిసరాలను శుభ్రం గా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవని తెలిపారు. ఆయన వెంట ఈవో కృష్ణమూర్తి, సిబ్బంది ఉన్నారు.

కెరమెరి: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

రేడియోలో ఒగ్గు కథ ప్రసారం



రేడియో స్టేషన్‌లో కళాకారులు

భీమిని, ఫిబ్రవరి 8 : ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో వీగాం గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులకు బుధవారం ఒగ్గు కథ కు అవకాశం దక్కింది. ఆదిలాబాద్ లోని ఆల్ ఇండియా రేడియో స్టేషనలో నర్మద మహారాజు ఒగ్గు కథను వీరు చెప్పారు. ఈ అవకాశం వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. దీనిలో ప్రధాన కథకునిగా కర్రె రమేష్, సహాయకులుగా వెంకటేష్, బీరేష్, పోతె హన్మంతు, పోలె బీరయ్య లు పాల్గొన్నారు. వీరికి అవకాశం వచ్చినందుకు పలువురు అభినందించారు.

గాండ్ల తేలి కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 8: జిల్లాలో పది వేలకు పైగా జనాభా ఉన్న గాండ్ల తేలికులస్తులను ప్రభుత్వం సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి పర్చాలని కమిటీ అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని నిర్వహించిన తెలికుల సంక్షేమ సంఘం ఐక్యత- అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గాండ్ల తెలికులస్తులను అన్ని విధాల సహకరించాలని, కులస్తులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. క్యాక్రమంలో నాయకులు తుకారాం, సందీప్, మురళీకృష్ణ, యాదవ్, ఆనంద్‌రావు, పోచన్న, ఉద్ధవ్, రవీందర్, శ్రాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని జయించాలి


కోటపల్లి, ఫిబ్రవరి 8: పరీక్షల వేళ ఆందోళన వద్దని మానసిక ఒత్తిడిని జయిస్తే విజ యం సాధ్యమవుతుందని వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. గురువా రం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడిని జయించడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పించారు. పరీక్షలంటే భయం వద్దని ఆందోళన చెందకుండా లక్ష్యంతో ప్రణాళికబద్ధంగా చదవాలని, అదే సమయంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేందర్, ఏఎన్ఎం విజయ, సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి, మహేష్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండగట్టు హుండీ ఆదాయం రూ.83.91 లక్షలు

మల్యాల, ఫిబ్రవరి 8: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం హుండీల ఆదాయాన్ని అధికారులు గురువారం లెక్కింపు చేపట్టారు. 28 రోజులకు గాను హుండీల ద్వారా రూ.83,91,502 నగదు దేవస్థానానికి సమకూరింది. ఈ లెక్కింపులో నగదుతో పాటు 32 గ్రాముల మిశ్రమ బంగారం, 4.500కిలోల మిశ్రమ వెండి, 13 విదేశీ కరెన్సీ లభించినట్లు ఈవో పి.వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయశాఖ ఏసీ చంద్రశేఖర్, ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, సునీల్, ఆలయ సిబ్బంది, ఎస్సై అశోక్, ఏఎస్సైలు చిలుక శ్రీనివాస్, రమణారెడ్డి పాల్గొన్నారు. క్రితం సారి హుండీ లెక్కింపు సందర్భంగా సిబ్బంది సొమ్ములు తస్కరించిన నేపథ్యంలో పోలీస్ బందోబస్తు పెంచారు



BLOCKBUSTER
విజయవంతమైన 5వ వారం
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.50pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.30pm



RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM
PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR |
NEXT GALLERIA MALL - PANJAGUTTA |
IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA |
RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI |
PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR |
GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA |
GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |
ASHOKA - KUKATPALLI |
LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR |
CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA |
DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR |
CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR |
AAA CINEMAS AMEERPET
GACHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR
TIVOLI SECUNDERABAD
VENKATARAMANA COMPLEX - KACHIGUDA
AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI
METRO THEATRE BAHADURPURA
SAI RAJA MUSHEERABAD

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
వెంకటరమణ/పద్మావతి ఎ/సి - కాచిగూడ 2.45,6.15
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.05
ముక్తాఎకలక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,6.00
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఘణంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - మూసాపేట్ 11.00,2.15,6.00,9.00
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,6.30

పాఠశాలను సందర్శించిన ప్రత్యేకాధికారి

జైపూర్, ఫిబ్రవరి 8: మండలంలోని ముదిగుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను గురువారం ప్రత్యేకాధికారి శశాంక్‌రెడ్డి సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు రాజగోపాల్ పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కార్యదర్శి సురేష్, మల్టీ పర్పస్ వర్కర్ శ్రీనివాస్ ఉన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన



హాజీపూర్, ఫిబ్రవరి 8: మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కర్ణమామిడి, హాజీపూర్ గ్రామాల్లోని కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు మహిళ సాధికారతపై హబ్ జెండర్ స్పెషలిస్టు మౌనిక, ఫైనాన్సియల్ లిటిరసీ లిప్సిక అవగాహన కల్పించారు. భేటీ బచావో, భేటీ పడావో, లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సైబర్ క్రైం, మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, సైబర్ క్రైం 1930, పోక్సోయాక్ట్, సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య పథకాలపై అగాహన కల్పించారు.

గంగమ్మ తల్లికి పూజలు

దండేపల్లి, ఫిబ్రవరి 8: ద్వారక గోదావరి ఒడ్డున గల గంగమ్మతల్లి ఆలయంలో గురువారం తాళ్ళపేట ఆర్యవైశ్య మహిళలు పూజలు నిర్వహించారు గంగమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి వోడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో గోలి మాధవి, నీహెచ్ వాసవి, కటకం గీతరాణి, వనజరాణి, సుధరాణి, రాజకళ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన పనులు ప్రారంభం



అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కాసిపేట, ఫిబ్రవరి 8: సోమగూడెం ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన పనులను గురువారం దళిత బహుజన సంఘాల నాయకులు ప్రారంభించారు. నాయకులు వేముల కృష్ణ మాట్లాడుతూ దళిత బహుజనుల వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మాజీ జెడ్పీటీసీ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, నాయకులు నాతరి స్వామి, మహేష్, రాంచందర్, శంకర్, నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

హాజీపూర్, ఫిబ్రవరి 8: మండలంలోని గుడిపేట 13వ బెటాలియన్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వంశీకృష్ణ బదిలీపై వెళ్తున్న సందర్భంగా గురువారం బెటాలియన్‌లో అసిస్టెంట్ కమాండెంట్ శరత్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఆర్ఐలు రవి, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్‌లు రమేష్, అరుణ, సందీప్, జూనియర్ అసిస్టెంట్‌లు కిరణ్,యూనిస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని చిదిమేసిన రోడ్డు ప్రమాదం

లారీ, బైక్ ఢీ ● ఘటన స్థలంలో దంపతుల మృతి ● ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కుమారుడు...

బెల్లంపల్లి, ఫిబ్రవరి 8: ఆనందంగా జీవిస్తున్న ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం రూపంలో లారీ చిదిమేసింది. తమ బంధువుల ఇంట్లో పూజకు వెళ్లి భోజనం చేసి తిరిగి వస్తున్నారు. మరో గంటలో ఇల్లు చేరుకోవాల్సి ఉండగా రోడ్డు ప్రమాదం వారిని చిదిమేసింది.

బెల్లంపల్లి మండలం కన్నాల జాతీయ రహదారి పెట్రోలు బంక్ ఎదుట బైక్‌ను వెనక నుంచి లారీ ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోట తిరుపతి (40), అతని భార్య తిరుమల(34), వారి కుమారుడు కోట అంజేష్ (18)లు గురువారం ఉదయం ద్విచక్ర వాహనం (టీఎస్19 9268)పై తాండూర్ మండలం బోయపల్లిలోని బంధువుల ఇంట్లో జరిగిన పెద్ద దేవర పూజకు వెళ్లారు. సాయంత్రం తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. కన్నాల పెట్రోలు బంక్ సమీపంలో వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వేగంగా లారీ (టీఎస్19టి 116) ఢీకొట్టింది. లారీ ఇంజన్ కింది భాగంలో ద్విచక్ర వాహనం ఇరుక్కుని కొంత దూరం తీసుకువెళ్లింది. రోడ్డుపై ఎగిరిపడిన ముగ్గురి తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. భార్యభర్తలు తిరుమల, తిరుపతిలు అక్కడికక్కడే మృతి చెందగా అంజేష్‌ను అంబులెన్స్‌లో మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఏసీపీ సదయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతిచెందడంతో కుటుంబీకులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. వారి స్వగ్రామమైన వెంకటాపూర్‌లో విషాదఛాయలు కొలకొన్నాయి.

అనాథ అయిన అనూష...

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తిరుపతి, తిరుమల దంపతులకు ఇద్దరు సంతానం కాగా కొడుకు



మృతులు కోట తిరుపతి, తిరుమల, అంజేష్ (ఫైల్)

అంజేష్ వరంగల్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులు బలవంతం చేయడంతో రెండు రోజుల క్రితం స్వగ్రామమైన వెంకటాపూర్ గ్రామానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో అంజేష్ మృతిచెందాడు. వీరి కూతురు అనూష ఒక్క రోజు ముందుగానే అనూష అమ్మమ్మతో కలిసి పెద్దదేవర పూజకు వెళ్లింది. పూజ అనంతరం మరుసటి రోజు వస్తానని తల్లిదండ్రులకు తెలి



లారీ కింద ఇరుక్కున్న ద్విచక్ర వాహనం

పింది. జాగ్రత్తగా వెళ్లాలని చెప్పిన పది నిమిషాల్లోనే రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు, అన్న మృతి చెందడంతో అనూష అనాథగా మారింది. మృతదేహాలకు శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించనున్నారు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలి



గ్యాస్ సిలిండర్ మంటలను ఆర్పే విధానాన్ని వివరిస్తున్న సిబ్బంది

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 8: అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జాతీయ విపత్తుల ప్రతిస్పందన బృందం 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మోతిలాల్, విజయవాడ ఇన్‌స్పెక్టర్ బీటన్‌సింగ్‌తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు సంభవించినప్పుడు ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ విపత్తుల ప్రతి స్పందన బృందం ప్రతినిధులు పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారన్నారు. సిబ్బంది సీపీఆర్, గ్యాస్ సిలిండర్‌లో మంటలు వచ్చినప్పుడే ఆర్పే పద్ధతిని వివరించారు. ఉత్తమసేవ లు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లా సంక్షేమాధికారి చిన్న య్య, డీఈవో యాదయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా విడుదల

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 8 : ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా తుది జాబితాను విడుదల చేశామని కలెక్టర్ బదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 95,974 మంది పురుషులు, 97,264 మంది మహిళలు, 7గురు ట్రాన్స్‌జెండర్లు, 7 మంది ఎన్‌ఆర్‌ఐలు, 134 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో 86,802 మంది పురుషులు, 88,530మంది మహిళలు, 13 మంది ట్రాన్స్‌జెండర్లు, 2 మంది ఎన్‌ఆర్‌ఐలు, 162 మంది సర్వీసు ఓటర్లు, మంచిర్యాల నియోజకవర్గంలో 1,38,472 మంది పురుషులు, 1,40,559 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్లు, 27మంది ఎన్‌ఆర్‌ఐలు, 335 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3,21,248 మంది పురుషులు, 3,26,353 మంది స్త్రీలు,45 మంది ట్రాన్స్‌జెండర్లు,36 మంది ఎన్‌ఆర్‌ఐలు, 631 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు.

పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దండేపల్లి,ఫిబ్రవరి 8: పారిశుధ్యం లోపించకుండా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేకాధికారులు ఎంపీడీవో వేముల మల్లేషం, తహసీల్దార్ సంధ్యరాణిలు ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రమదానం చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. రోడ్డుపైకి మురికి నీరు, చెత్తచెదారం రాకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

కాసిపేట: ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు శ్రమదానం నిర్వహించారు. దేవాపూర్‌లో ఎంపీడీవో ఆలీం సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలు, మహిళలు భాగస్వాములు కావాలన్నారు. తహసీల్దార్ భోజన్న, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హాజీపూర్: పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ముల్కల్లలోని గంగవాడలో ఎంపీడీవో ఎంఏ హై పర్యటించారు. ప్రజలు 8 నెలల క్రితం నిర్మించిన డ్రైనేజీ అసంపూర్తిగా ఉందన్నారు. లోతుగా నిర్మించడం వల్ల నీరు అందులోనే నిల్వ ఉంటుందని, మరుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందడంతో దుర్గంధం వస్తుందన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే డ్రైనేజీని నాసిరకంగా నిర్మించడంతో కూలిపో



దండేపల్లిలో పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది, పొన్నారంలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

యిందని, డ్రైనేజీ పక్కనున్న కరెంటు స్తంభాలు పడిపోయేలా ఉందని తెలిపారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీడీవో తెలిపారు. కార్యదర్శి సరిత, మిషన్ భగీరథ ఏఈ గిరిజ పాల్గొన్నారు.

భీమారం: భీమారంలో పారిశుధ్య పనులను డీపీవో వెంకటేశ్వర్‌రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపైనే ఆరోగ్యం ఆధారపడి ఉందని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలందరు తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్తబుట్టల్లో వేసి సిబ్బందికి అప్పగించాలన్నారు. మురికి కాలువలను సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సతీష్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: అంగ్రాజ్‌పల్లి, చెల్లాయిపేట, ఆస్నాద, చాకెపల్లి గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్ పర్యటించారు. నర్సరీలను పరిశీలించి మొక్కలను సంరక్షించాలని, ఉదయం, సాయంత్రం నీరు పోయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. సోమనపల్లిలో ఇంటి పన్నుల వసూలును పరిశీలించారు. ఆస్నాద గ్రామంలో బోరు బావికి మరమ్మతు చేయించారు. కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పారిశుధ్య పనులను నిర్వహించారు. పొన్నారంలో అధికారులు స్వచ్ఛత పారిశుధ్య ర్యాలీ నిర్వహించారు. రోడ్లను శుభ్రం చేశారు. ప్రత్యేకాధికారి సునీత మాట్లాడుతూ ప్రజలందరు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యదర్శి హరీష్, మాజీ ఉపసర్పంచు పెంచాల మధు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య, అంగన్‌వాడీ టీచర్ రజిత, సీపీ తిరుమల పాల్గొన్నారు.

ఐదేళ్లకు తెరుచుకున్న పాఠశాల

వాంకిడి, ఫిబ్రవరి 8: మండలంలోని వెల్గి గ్రామపంచాయతీ పరిధిలోని సోయంగూడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఐదేళ్ల అనంతరం తెరుచుకోవడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గురువారం పునఃప్రారంభించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఎంఈవో సోయంగూడ గ్రామంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ద్వారా సర్వే చేసి 17 మంది బడీడు పిల్లలు ఈ గ్రామంలో ఉన్నట్లు నిర్ధారించారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారికి నివేదిక పంపించారు. గ్రామంలో 17 మంది విద్యార్థులు ఉన్నందున పాఠశాలను ప్రారంభించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించడంతో తిరిగిప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. క్రమం తప్పకుండా పిల్లలను బడికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో మనుకుమార్, సీఆర్పీ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు హరీష్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న అధికారులు

ఎస్పీని కలిసిన సీఐలు



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8: రెబ్బెన నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ చిట్టిబాబు, ఆసిఫాబాద్ సీఐ జి సతీష్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సురేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని తెలిపారు.

సంఘాల బలోపేతం..అభ్యున్నతికి మార్గం

- గ్రేడింగ్ ఆధారంగా స్త్రీనిధి రుణాలు



సమావేశం నిర్వహిస్తున్న ఏపీఎం

వాంకిడి, ఫిబ్రవరి 8: మహిళాసంఘాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం గ్రేడింగ్ విధానానికి శ్రీకారం చుట్టింది. గతంలో గ్రామైక్యసంఘాలకు మాత్రమే ఈ విధానం అమలులో ఉండగా ప్రస్తుతం క్షేత్రస్థాయిలో స్వయంసహాయక సంఘా లకు కూడా నిబంధనలను వర్తింపచేస్తున్నారు. ఏ,బీ,సీ, గ్రేడ్‌లో ఉన్నవాటికి మాత్రమే స్త్రీనిధి రుణాలు ఇస్తున్నారు. గ్రేడింగ్‌లో వెనకబడితే బ్యాంకు, స్త్రీనిధి రుణాలు అందడంలేదు. మహిళా సంఘాల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించడమే కాకుండా స్వయం ఉపాధికి బాటలు వేస్తుంది. సభ్యులకు ఆసక్తిఉన్న రంగాల్లో రాణించేలా ప్రత్యేకరుణాలు కూడా మంజూరు చేస్తుంది. ప్రభుత్వం తోడ్పాటుతో ఆర్థిక సమస్యలను అధిగమించే దిశగా మహిళలు ముందుకు సాగుతున్నారు. సంఘాలకు 12 అంశాల్లో ఏ, బీ, సీ, డీ గా గ్రేడింగ్ కేటాయిస్తున్నారు. ఒక్కో సంఘం 80శాతానికి పైగా మార్కులు సాధిస్తే ఏ గ్రేడ్, 70 నుంచి 80 మధ్య బి గ్రేడ్, 60 నుంచి 70 మధ్య సి గ్రేడ్, 50 నుంచి 60 మధ్య డి గ్రేడ్, 50శాతానికి తగ్గితే ఈ గ్రేడ్ కేటాయిస్తారు. ఈ గ్రేడ్ వచ్చిన సంఘాలకు రుణం పొందే అవకాశం ఉండదు. జిల్లాలో 7,946సంఘాలు ఉండగా 87వేల మంది సభ్యులు ఉన్నారు.

అంశం	మార్కులు
- ప్రతి నెల రెండుసార్లు సమావేశాలు	5
- సమావేశానికి పూర్తి స్థాయి సభ్యుల హాజరు	10
- ప్రతి నెలా పొదుపు	10
- క్రమం తప్పకుండా రుణాల చెల్లింపు	8
- సామాజిక పెట్టుబడి నిధి తిరిగి చెల్లింపు	13
- స్త్రీనిధి రుణం చెల్లింపు	32
- సంఘానికి చెల్లించాల్సిన రుణ వాయిదాలు	5
- బ్యాంకు రుణం చెల్లింపు	17

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

సిర్పూర్(టి), ఫిబ్రవరి 8: మండలంలోని పారిగాం గ్రామ రేషన్ డీలర్ సౌజన్యపై 6(ఎ) కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం రేషన్ షాపును తనిఖీ చేయగా 4.99 కిలోల బియ్యం తక్కువగా ఉన్నాయని చెప్పారు. అలాగే షాపులో రెండు విడి ప్లాస్టిక్ సంచుల్లో 77 కిలోల పీడీఎస్ బియ్యం లభించినట్లు తెలిపారు. రేషన్ షాపు అతరైజేషన్‌ను పరిశీలించామని, కార్తీకస్వామి ఐకేపీ గ్రూపుకు తాత్కాలికంగా అప్పగించబ డిందని తెలిపారు. ఈ షాపు తాత్కాలిక అతరైజేషన్ రెన్యువల్ చేయలేదని అన్నారు. నివేదకలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

దహెగాం, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని ఐకేపీ వీఏవోలు ఈ నెల16న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొంటామని సమ్మె నోటీసులను ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం చంద్రశేఖర్‌కు అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికి సమ్మెలోకి వెళుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో వీఏవో లు సకారాం, తిరుపతి, లక్ష్మి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు..

కౌటాల, ఫిబ్రవరి 8: కౌటాల మండలానికి చెందిన బసార్కర్ దివాకర్ మృతి చెందడంతో అతని భార్య సులోచనకు కౌటాల టీజీబీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును రీజనల్ మేనేజర్ మురళీమనోహర్‌రావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా చేసుకోవడం వల్ల దురదృష్టవశాత్తు మరణిస్తే బీమా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నర్సింహస్వామి, అజేష్, మనోహర్, రాజేష్, భాస్కర్, గోపి, ప్రకాష్, మోరేష్, ఏపీఎం కుసుమ, తిరుపతి, రాజమణి, కల్పన, శంకర్, కుసుమ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్

జైనూర్, ఫిబ్రవరి 8: సీఐటీయూ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 12న కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయ వంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో మండల కేంద్రంలో గురువారం మండల కన్వీనర్ తార అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముంజం శ్రీనివాస్ మాట్లాడారు. కాగజ్‌నగర్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు సీఐటీయూ అఖిల భారతీయ కోశాధికారి, సాయిబాబు, రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, కార్యదర్శి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ తదితరులు హాజరవుతారని చెప్పారు. కార్మికులు, కర్షకులు బహింగ సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శంశా, భీంబాయి, మీరాబాయి, శశీకల, లీలబాయి, కమల పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల వివరాలు సేకరించాలి

బెజ్జూరు, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గృహ జ్యోతి పథకంలో లబ్ధిదారులను గుర్తించేందుకు వినియోగదారుల వివరాలను పకడ్బందీగా సేకరించాలని విద్యుత్ శాఖ జిల్లా అకౌంట్ అధికారి ఈశ్వరయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు ఎల్కపల్లిలో గృహ జ్యోతి పథకంలో భాగంగా వినియోగదారుల వివరాలను సేకరించారు. సంబంధించిన ఆధార్ రేషన్‌కార్డు నంబర్లు నమోదు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అసిస్టెంట్ అకౌంట్ అధికారి తుకారాం, ఏఈ అంజల్, జూనియర్ లైన్‌మెన్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బెజ్జూరు, ఫిబ్రవరి 8: బెజ్జూరు మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఈ నెల 18న నిర్వహించే పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. గురువారం టాలెంట్ టెస్టు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో భీమేష్, సాయికృష్ణ, రమేష్, సాయికుమార్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు గడువు పొడిగింపు

రెబ్బెన, ఫిబ్రవరి 8: బెల్లంపల్లి ఏరియాలో వివిధ గనులు, డిపార్టుమెంటులో యూనిట రేట్ సిస్టం ప్రకారం అద్దె ప్రతిపాదికన రెండు సంవత్సరాల పాటు వినియోగించుకునేందుకు తొమ్మిది వీల్‌డ్రైవ్(2/4) వాహనాల కోసం టెండర్లు దరఖాస్తుల గడువును పొడగిస్తున్నట్టు యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. సింగరేణి ప్రాజెక్టు భూ నిర్వాసితుల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపింది. ఈ నెల 10న సాయంత్రం ఐదు గంటల వరకు టెండర్లను తీసుకుంటున్నామని తెలిపారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- పట్టించుకోని అధికారులు

పెంచికలపేట, ఫిబ్రవవరి 8: గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, యువతను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. అధికారులు అట్టహాసంగా ప్రారంభించినప్పటికీ వాటినిర్వహణను పట్టించుకోక పోవడంతో అలంకారప్రాయంగా మారాయి. బొంబాయిగూడ గ్రామ పంచాయతీలోని క్రీడా ప్రాంగణం ఊరికి దూరంగా ఏర్పాటు చేశారు. నిర్వహణకు లేక పోవడంతో మైదానంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో యువకులు అక్కడికి వెళ్లడం లేదు. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



బొంబాయిగూడ గ్రామంలోని క్రీడా ప్రాంగణం

పురుగుల మందు తాగి విద్యార్థి ఆత్మహత్య

లింగాపూర్, ఫిబ్రవరి 8: లింగాపూర్ మండలంలోని జోర్ గ్రామపంచాయతి పరిధిలోని దేవుగూడలో ఓ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. సోయం పుష్పలత(19) అనే డిగ్రీ విద్యార్థిని మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. పుష్పలత తండ్రి సోయం రామారావు పర్శరాం అనే వ్యక్తి తన కూతురిని వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడిందని ఫిర్యాదు చేశాడని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

అటవీశాఖ అధికారుల తనిఖీ

లింగాపూర్, ఫిబ్రవరి 8: లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లో గురువారం అటవీశాఖ అధికారుల తనిఖీ చేశారు. అక్రమంగా కలప నిల్వ చేశారనే సమాచారం మేరకు అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి లింగాపూర్, పిక్లాతండా, వంజారిగూడ, నిమ్మతండా, బాండేయర్ తదితర గ్రామాల్లో తనిఖీ చేశారు. పిక్లాతండాలో కలప కోత మిషన్ పట్టుకున్నామని జోడేఘాట్ రేంజర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

పారిశుధ్యం పనులు తనిఖీ

జైనూర్, ఫిబ్రవరి 8: మండలంలోని ధబోలిలో గురువారం కుమరంభీం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి ప్రత్యేక పారిశుధ్యం పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చెతాచెదారం నిలువ లేకుండి శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామంలో నీటి సరఫరా జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని గ్రామస్థులు వివరించారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీటి సరఫరా సరిగా వచ్చేలా చూడాలని ఎంపీడీవో ప్రభుదయను కోరారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.

దరఖాస్తుల పరిశీలన

జైనూర్, ఫిబ్రవరి 8: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గృహ జ్యోతి పథకం కోసం లబ్ధిదారులు అందజేసిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏఈ సాధిక్ మియా తెలిపారు. దరఖాస్తుదారులు రశీదు, ఆధార్‌కార్డు, రేషన్, ఆహార భద్రత కార్డులను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సిబ్బంది అడిగినప్పుడు వాటిని అధికారులకు చూపించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభుదయ, గ్రామ కార్యదర్శి ఉదయ్ రాంప్రసాద్ గ్రామస్థులు పాల్గొన్నారు.

వాహనదారులు ధ్రువపత్రాలు ఉంచుకోవాలి

సిర్పూర్(టి), ఫిబ్రవరి 8:వాహనదారులు ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండు ఏరియాలో వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆయన వెంట ఏఎస్సై రాములు తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌కు సన్మానం

కెరమెరి, ఫిబ్రవరి 8: మండలంలోని గోయగాం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మాజీ సర్పంచ్ రజిత, ఉప సర్పంచ్ వైశాలిలను గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రకాష్, కార్యదర్శి బొజ్జిరావు, సిబ్బంది హీరాజీ, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

దండేపల్లి,ఫిబ్రవరి 8: గుడిరేవు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం ఇదే పాఠశాలో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్టడీ మెటిరియల్స్‌ను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారి శ్రీనివాస్ సూచించారు. గుడిరేవు పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అంతా సిద్ధం

మంచిర్యాల/నస్పూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు అధికారులు అంతా సిద్ధం చేశారు. శుక్రవారం రెండు మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహిస్తుండగా చైర్మన్, వైస్‌చైర్మన్లను ఎన్నుకోనున్నారు. ఎన్నికల ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులు వాడాల రాములు (మంచిర్యాల), నరేందర్ (నస్పూర్)లతోపాటు ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు మారుతీ ప్రసాద్, తన్నీరు రమేష్‌లు గురువారం పరిశీలించారు.





మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో, కమిషనర్, నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి నరేందర్

- నేడు మంచిర్యాల, నస్పూర్ చైర్మన్, వైస్‌చైర్మన్ల ఎన్నిక
- ఉదయం 11 గంటలకు మున్సిపల్ ప్రత్యేక సమావేశం
- క్యాంపు నుంచి నేరుగా సమావేశానికే కాంగ్రెస్ కౌన్సిలర్లు

అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో...

మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో ఎన్నిక లు అనివార్యం అయ్యాయి. మంచిర్యాలలో గత నెల 11న అవిశ్వాసం ప్రవేశపెట్టగా, నస్పూర్‌లో 12 వ తేదీన అవిశ్వాస తీర్మానం చేశారు. రెండు ము న్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానం నెగ్గిన కారణంగా మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముకేష్ గౌడ్, నస్పూర్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్‌లు పదవులు కోల్పోయారు. వారి స్థానంలో కొత్త వారిని ఎన్నుకోవలసి ఉంది. రెండు మున్సిపాలిటీల్లో అవిశ్వాసం నెగ్గడంతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధి కారి బదావత్ సంతోష్ ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఎలక్షన్ కమిషన్‌కు సమాచారం అందించారు. దీంతో శుక్రవారం రెండు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ల పదవు లకు ఎన్నికలు నిర్వహించేలా నోటిఫికేషన్ విడు దల చేశారు.

ఓటింగ్ ద్వారా ఎన్నిక...

రెండు మున్సిపాలిటీల చైర్మన్, వైస్‌చైర్మన్ల ఎన్ని కను రిటర్నింగ్ అధికారులు చేతులెత్తే పద్ధతిన ఓటింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 11 గం టలకు ఎన్నికలు జరుగనుండగా నూతన మున్సి పల్ చట్టం ప్రకారం కనీసం 50 శాతం సభ్యులు హాజరుకావలసి ఉంటుంది. మంచిర్యాల మున్సి పాలిటీలో మొత్తం 36 వార్డులు ఉండగా కనీసం 18 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిం చాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలో కాంగ్రెస్ సభ్యు లు 26, బీఆర్ఎస్ 9, స్వతంత్ర ఒకరు ఉన్నారు. అలాగే నస్పూర్ మున్సిపాలిటీలో 25 వార్డులు ఉం డగా, కనీసం 13 మంది సభ్యులు మద్దతు తెల పాల్సి ఉంటుంది. ఇక్కడ కాంగ్రెస్ కౌన్సిలర్లు 17, బీఆర్ఎస్ 6, సీపీఐ ఇద్దరు సభ్యులు ఉన్నారు.

రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువుదీరింది. మంచి ర్యాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రేం సాగర్‌రావు విజయం సాధించడంతో పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండు చోట్లా కాంగ్రెస్ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఏకగ్రీవం చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతు న్నాయి. పేర్లు బలపరచగానే ఎన్నికైనట్లు ప్రకటిం చే అవకాశం ఉంది. రెండు పదవులకు బరిలో ఒకరి కంటే ఎక్కువ మంది పోటీపడితే ఓటింగ్ నిర్వహించి, మెజార్టీ సాధించిన వారిని చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు.

క్యాంపు నుంచి నేరుగా ఓటింగ్‌కు...

ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయగానే రెండు మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు సూచనల మేరకు ప్రత్యేక క్యాంపునకు తరలించారు. ప్రస్తుతం కౌన్సిలర్లు అందరూ గోవా క్యాంపులో ఉండగా రాత్రికి కరీంనగర్‌లో బస చేయనున్నారు. అక్కడి నుంచి నేరుగా ఓటింగ్‌కు హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. ఎన్నికల సమయంలో సభ్యులెవరూ చేజారి పోకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పై చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

- మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటం, మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన సభ్యులు హాజరయ్యే అవకాశాలు ఉండటంతో రెండు చోట్లా కాంగ్రెస్ జెండా ఎగరనుంది. మంచిర్యాల మున్సిపల్ చైర్మన్‌గా 30వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్‌గా 2వ వార్డు కౌన్సిలర్ సల్ల మహేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్‌గా సురిమిల్ల వేణు, వైస్ చైర్‌పర్సన్‌గా గెల్లు రజితల ఎన్నికయ్యే అవకాశాలున్నాయి.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

ఏసీసీ, ఫిబ్రవరి 8: మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువుకు ఉత్తరం వైపు వంద ఫీట్ల బైపాస్ రోడ్డుపై చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని స్వచ్ఛంద పౌర సేవా సంస్థ ప్రతినిధులు, రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ రోడ్డు మధ్యలో వారం రోజులుగా రాత్రి పూట పనులు కొనసాగిస్తూ రోడ్డు మధ్యలో ఇంటి నిర్మాణం చేస్తున్నారన్నారు. నిర్మాణాన్ని వెంటనే అడ్డుకుని తొలగించకపోతే వంద ఫీట్ల రోడ్డు ఆక్రమణదారుల వశమవుతుందన్నారు. నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనుకుంట్ల మల్లయ్య, తిరుపతి, రాజేశంకైలాసం తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఏసీసీ, ఫిబ్రవరి 8: తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్యం, ఇతర కార్మికుల వేతనాలు రూ.1000 పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కౌన్సిలర్ రామగిరి బానేష్, నర్సయ్య, నవీన్, వెంకటి, శ్రీనివాస్, సత్తయ్య, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఓటరు తుది జాబితా ప్రదర్శన



కొత్తూరులో ప్రదర్శనకు పెట్టిన ఓటరు జాబితా

నెన్నెల, ఫిబ్రవరి 8: ప్రత్యేక ఓటరు నమోదులో భాగంగా తుది ఓటరు జాబితాను మండలంలోని 23 పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించినట్లు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ పఠాన్ తెలిపారు. 2024 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండిన వారి నుంచి జనవరి 22 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. మార్పులు, చేర్పులతో కూడిన తుది జాబితాను ప్రదర్శనకు ఉంచామన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేరుతో పాటు ఇతర వివరాలను సరి చూసుకొని నిర్ధారించుకోవాలన్నారు. పేర్లు తప్పిపోయిన వారు, తప్పుల సవరింపులు చేసుకునే వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల నాటికి అర్హులందరికి ఓటు హక్కు కల్పించేందుకు ఈ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంస్థ డైరెక్టర్

కాసిపేట, ఫిబ్రవరి 8 : అవుట్‌రిచ్‌మ్యాప్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం పల్లంగూడ పంచాయతీలోని సామగూడెలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంస్థ డైరెక్టర్ పాల్‌విగ్ మాట్లాడుతూ మహిళలకు ఐదు నెలల పాటు కుట్టు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్‌లను అందజేస్తామన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కరోలిన్ విగ్, ప్రోగ్రం కన్వీనర్ జాషువా, విజయ్‌కుమార్, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపీఐ వివేకానంద రెడ్డి

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 8: క్రీడలు మనసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపీఐ వివేకనాంద రెడ్డి అన్నారు. గురువారం సింగరేణి ఠాగూర్ స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న కాకా వెంకటస్వామి మెమోరియల్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి ప్రాంతాలలో క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. జైపూర్, రామకృష్ణాపూర్ జట్ల మధ్య సాగిన మ్యాచ్‌ను క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణతో కలిసి ప్రారంభించారు. పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్, పూల్లూరి సుధాకర్, నీలం శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాల పథకానికి దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 8: 2023-24 విద్యా సంవత్సరానికి ఉత్తమపాఠశాల సౌకర్యాల పథకం కింద ఎంపిక చేసేందుకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు (ఆంగ్లమాధ్యమం) నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డు కులాల విద్యార్థులకు ఉన్నతమైన ప్రాథమిక విద్యను ఆంగ్ల మాధ్యమంలో అందించేందుకు ఆసక్తి ఉన్న విద్యాసంస్థలు, హాస్టల్ వసతి , మౌలిక వసతులు కలిగి ఉండాలని, గడిచిన 5 సంవత్సరాల్లో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని సూచించారు. ఈనెల 15లోగా జిల్లా షెడ్యూల్డు కులాల అభ్యిద్ధి శాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

స్వేచ్ఛా పాలన కోసం కాంగ్రెస్‌లో చేరాం

-క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 8: క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ప్రజలకు సేవ చేసే భాగ్యం వచ్చిన తనకు, తన పదవికి తగిన స్వేచ్ఛ లేకుండా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 4 సంవత్సరాలుగా మానసిక వేదనకు గురవుతూ బాల్క సుమన్ చెప్పిన విధంగా పనిచేస్తూ ఇబ్బందులు పడ్డానని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను, సుమన్ చిత్తుగా ఓడిచ్చి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారన్నారు. అభివృద్ధిని కోరుకున్నందునే ఎమ్మెల్యే వివేక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరామని పేర్కొన్నారు. వైస్‌చైర్మన్ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ బాల్క సుమ న్‌కు చెన్నూర్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా ఇంకా బుద్ధిరావడం లేదన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సింగరేణి ప్రాంత వాసులకు ఉద్యోగావకాశాల విషయంలో ఎమ్మెల్యే వివేక్ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 80 శాతం స్థానికులకు ఉద్యోగావకాశాలు అందించేలా సర్క్యులర్ రావడానికి కృషి చేశారని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాల యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లే రాజు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీపీ మాహంకాళీ శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, సంఘ బుచ్చయ్య పాల్గొన్నారు

నాయకుల తీరుపై కార్యకర్త ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఎలా చేర్చుకున్నారని ఇందిరానగర్‌కు చెందిన సీనియర్ కార్యకర్త కుమ్మరి రవి సమావేశం జరుగు తున్న సమయంలో నాయకులను నిలదీశారు. బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తులను తీసుకోమని ఎమ్మెల్యే వివేక్ చెప్పారన్నారు. బీఆర్ఎస్ పాలన నచ్చకనే ప్రజలు, కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులను గెలిపించుకున్నారని, గెలిచిన తరువాత బీఆర్ ఎస్ కౌన్సిలర్లను పార్టీలోకి తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. ఎమ్మెల్యే వివేక్ బహిరంగ సభలలో చెప్పిన మాటలు గెలిచిన తరువాత మరిచారన్నారు. నాయకులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి వినకపోవడంతో సమావేశాన్ని ముగించారు.

బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర వేలం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 8: కన్నాలలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా మార్చి 7 నుంచి 9 వరకు నిర్వహించే దుకాణాలకు గురువారం ఆలయ కమిటీ సభ్యులు వేలం పాట నిర్వహించారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయం రూ.76 వేలు, ప్రసాదాల కోసం రూ.1,46,500, పార్కింగ్ కోసం రూ.1,71,000 వేలం పాడి దక్కించుకున్నట్లు తెలిపారు. తైబజార్ వేలం పాటను వాయిదా వేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేలం పాట ద్వారా ఆలయానికి రూ. 3,93,500 ఆదాయం సమకూరిందని తెలిపారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ఏసీసీ, ఫిబ్రవరి 8 : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారం సజావుగా జరిగాయి. ఉదయం జనరల్ విభాగంలో 416 మందికి 395 మంది, ఒకేషనల్‌లో 304 మందికి 273 మంది హాజరయ్యారు. మొత్తం 720 మందికి 668 మంది హాజరు కాగా, 52 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలో జనరల్‌లో 325 మందికి 318 మంది, ఒకేషనల్‌లో 276 మందికి 257 మంది, మొత్తం 601 మందికి 575 మంది హాజరు కాగా 26 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాల్లోపరీక్ష సజావుగా సాగిందని డీఐఈవో శైలజ తెలిపారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 8: వేసవి సమీపిస్తున్నందున మున్సిపాలిటీల పరిధిలో తాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాహుల్‌తో కలిసి జిల్లాలోని 7 మున్సిపాలిటీల కమీషనర్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో ఇంజనీరింగ్, మున్సిపల్ కమిషనర్‌లు ప్రణాళికబద్ధంగా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణతోపాటు ఆస్తి, ఇతర పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. నీటి సమస్యలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కారం దిశగా ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో పాటు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ మున్సిపాలిటీలో మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమస్యలను గుర్తించాలని, వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే వారంలో సమావేశం ఉంటుందని, మున్సిపాలిటీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలు, పురోగతి చర్యలపై పూర్తి నివేదికతో హాజరుకావాలన్నారు. మున్సిపల్ కమిషనర్‌లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకం ధ్రువీకరణ పత్రాల పరిశీలన



గృహలక్ష్మి పథకంపై అవగాహన కల్పిస్తున్న డీఈ

ఏసీసీ, ఫిబ్రవరి 8: గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలిస్తున్నట్లు ఎన్‌పీడీసీఎల్ మంచిర్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రజా పాలన దరఖాస్తు రశీదు, ఆహారభద్రత, ఆధార్, మొబైల్ నెంబర్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది వచ్చినప్పుడు లబ్ధిదారులు అందుబాటులో లేకపోతే వివరాలను విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో, విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాలయంలో అందించాలని సూచించారు.

కాసిపేట: రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ డీఈ రాజన్న అన్నారు. మండల కేంద్రంలో వినియోగదారులకు పథకంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికి 200 యూనిట్లలోపు ప్రభుత్వం కరెంటు ఉచితంగా ఇవ్వనుందన్నారు. రేషన్, ఆధార్‌కార్డుతో సెల్‌నెంబర్, ప్రజాపాలన దరఖాస్తు రశీదును అందించాలని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకానికి పత్రాలు సమర్పించాలని ఏఈ రామ్మూర్తి ఒక ప్రకటనలో కోరారు. సమాచార ధ్రువీకరణకు సిబ్బంది వస్తున్నారని, రేషన్, ఆధార్ కార్డు నెంబర్, సెల్ నెంబర్, ప్రజాపాలన రశీదు నెంబర్, కరెంట్ బిల్లు నెంబర్ వారికి అందించాలన్నారు.

భీమారం: మండల కేంద్రంలో గృహజ్యోతి పథకంలో అర్హుల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని ఏఈ కుమార్, ఏవో రత్నాకర్‌లు పరిశీలించారు. ప్రభుత్వం 200యూనిట్లలోపు ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేసిందని ఏఈ తెలిపారు. లబ్ధిదారుల నుంచి సిబ్బంది వివరాలు సేకరిస్తారన్నారు.

విద్యతోనే అభివృద్ధి



అక్షరాభ్యాసం చేయిస్తున్న జడ్పీ సీఈవో నరేందర్

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 8: విద్యతోనే మహిళ సాధికారత, అభివృద్ధి సాధ్యమని జెడ్పీ సీఈవో నరేందర్ తెలిపారు. గురువారం శ్రీపతి నగర్‌లో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ గౌతమి సహకారంతో వయోజన విద్య కుట్టు శిక్షణ కేంద్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వయోజనుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యలో చాలా మార్పులు వచ్చాయన్నారు. ప్రతీఒక్కరు చదువుకుని విద్యావంతులు కావాలని సూచించారు. కుట్టు శిక్షణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వ్యవసాయాధికారి కల్పన, మున్సిపల్ ఈఈ సుమతి, మెప్మా టీఎంసీ రఘురాం, ఊదరి చంద్రమోహన్‌గౌడ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గౌతమి, మల్లేష్, ఉదయ్‌కిరణ్, బండారి శాంకరి, ఆర్‌పీలు కొండు జనార్దన్,వెంకటేశ్వర్లు, నరేష్, గోపిక తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి కరపత్రాల విడుదల

జన్నారం, ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని ప్రతీ తండాలో ఘనంగా నిర్వహించాలని కోరారు. జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ సుతారి వినయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ఎంపీటీసీ రియాజుద్దీన్, నాయకులు రాజశేఖర్, మోహన్‌రెడ్డి, నందునాయక్, రాములునాయక్, దినేష్‌నాయక్ ఉన్నారు.

సన్మానం

తిమ్మాపూర్ మాజీ సర్పంచు జాడి గంగాధర్‌ను ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. సర్పంచుగా గ్రామాన్ని అభివృద్ధి చేశారని ఆయన సేవలను కొనియాడారు.

ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నరేష్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 8: ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తాళ్లగురిజాల ఎస్ఐ నరేష్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం పోచమ్మ గడ్డ జంక్షన్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణాలు హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లనే జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు ప్రతిక అందే ఏర్పాటు చేస్తారు
పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్